రాజ్యాంగ నిర్మాతకు నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి డా.అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు.

– కుషాయిగూడ



ఈసీఐఎల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి



అల్వాల్ వెంకటాపురంలో నివాళులర్పిస్తున్న నందికంటి శ్రీధర్



చిలుకానగర్ చౌరస్తాలో షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో..



కుషాయిగూడలో అంబేద్కర్ యూత్ ప్రతినిధులు



రామంతాపూర్ భరత్‌నగర్‌లోని ఎస్సీ మాదిగ సేవా సంఘం ఆధ్వర్యంలో..



ఉప్పల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత



హబ్సిగూడలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఓల్డ్ మల్లాపూర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



వెంకటాపురంలో కార్పొరేటర్ సబితకిషోర్



గౌతంనగర్.. జేఎల్ఎస్ఎస్‌నగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



కాప్రా గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో..

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలో గురుస్వామి మాడిశెట్టి సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం కన్నులపండువగా సాగింది. పూజా కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున పడిపూజ మహోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక నేతలు బోదాసు రవి, దూసరి నవీన్‌గౌడ్, పూస రమేష్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని సాంబశివరావుకు సన్మానం

మేడిపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి విజయం సాధించిన కూనంనేని సాంబశివరావును మేడిపల్లి మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి రచ్చకిషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అసెంబ్లీలో పేద, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి తనగొంతు వినిపించాలని కోరారు. మహిళా కార్యదర్శి జె.లక్ష్మి, వీబీ బాలరాజ్, దండు మదర్, మాచర్ల కనకయ్య, అండాలు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీపంచమి హోటల్‌కు నోటీసులు



హోటల్‌లో తనిఖీలు చేస్తున్న ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ



జీహెచ్ఎంసీ జారీ చేసిన నోటీసు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఆర్‌కేనగర్‌లోని శ్రీపంచమి హోటల్‌కు మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ విభాగం ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ నోటీసులు జారీ చేశారు. బుధవారం ఉదయం హోటల్‌లో టిఫిన్ చేయడానికి వెళ్లిన స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో పాటు హోటల్‌లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో హోటల్ నిర్వాహకులను ప్రశ్నించారు. వారు స్పందించకపోవడంతో సర్కిల్ ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ దృష్టికి తీసుకెళ్లడంతో హోటల్‌లోని కిచెన్, ఆహార పదార్థాలు సరఫరా చేసే ప్రాంతాలను పరిశీలించడంతో అధ్వానంగా ఉన్న పరిస్థితులు కనిపించాయి. హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని, హోటల్‌లో ఆహార పదార్థాల నమూనాలు సంబంధిత విభాగం అధికారులు సేకరిస్తారని వారికి సమాచారం అందించామన్నారు. గతంలోనూ ఈ హోటల్‌పై వినియోగదారులు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సర్కిల్ స్థాయిలో లేకపోవడంతో పలు హోటల్స్‌లో తనిఖీలు నామమాత్రంగా జరుగుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది అవినీతి పాల్పడుతున్నారని, ఇక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు లేవని వినియోగదారులు అంటున్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిరండి



తుంగతుర్తి రవి

మేడిపల్లి: నగరంలోని ఎల్బీ స్టేడియంలో గురువారం తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నందున ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని తుంగతుర్తి రవి కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పటిష్ఠంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉరేసుకుని బలవన్మరణం

ఆలేరురూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శివారులో బుధవారం ఓ వ్యక్తి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్(40) కుటుంబం కొంతకాలంగా హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో నివాసం ఉంటోంది. నవంబర్ 27న శ్రీనివాస్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో శ్రీనివాస్ భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. పది రోజుల తర్వాత శ్రీనివాస్ ఆలేరు శివారులోని ఆర్ఆర్ఆర్ రెస్టారెంట్ సమీపంలో వేపచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని శ్రీనివాస్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట శ్రీను తెలిపారు.

కాలనీ సంఘాల మేలు మరువలేనిది



ఉప్పల్ సత్యానగర్ కాలనీవాసులు లక్ష్మారెడ్డిని సత్కరిస్తూ..



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అభినందనలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: కాలనీ సంఘాల మేలు మరువలేనిదని ఉప్పల్ బీఆర్ఎస్ నుంచి ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ సత్యానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ఆయన హాజరయ్యారు. ఉప్పల్‌లో చిన్నా పెద్ద అనే తేడా లేకుండా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోగుల దయాకర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధి ఎల్లారెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, చందర్, సతీష్, విజయ్‌కుమార్, సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అభినందనలు

మల్లాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, బూత్ ఇన్‌చార్జులు, సభ్యులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. కరాటే మల్లిఖార్జున్‌గౌడ్, వి.సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, సంపత్, అశోక్, బుచ్చన్న, సాయికుమార్, శంకర్‌రెడ్డి, ఎండీ.బాసిత్, ప్రకాష్, కుమార్, రమణ, బూత్ సభ్యులు ఉన్నారు.

10వ తేదీన లక్షదీపోత్సవం

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జేఎల్ఎస్ఎస్‌నగర్‌లోని జయగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో భక్త వాహిని ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తేదీ ఆదివారం లక్షదీపోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రఘు కిరణాచార్యులు తెలిపారు. ఉదయం 10 గంటలకు లక్ష్మీ నర్సింహస్వామి కళ్యాణం, సాయంతం 6 గంటలకు శివుడికి అభిషేకాలు ఉంటాయని తెలిపారు.

ఎల్‌బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేత మందుముల పరమేశ్వర్‌రెడ్డి తన అనుచరులతో తరలివెళ్లారు. అక్కడి ఏర్పాట్లను సీనియర్ నేత పొన్నం ప్రభాకర్‌తో కలిసి పోలీస్ ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై ఆరా తీశారు. ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుంటున్నట్లు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

కేసీఆర్‌ను కలిసిన పలువురు నేతలు

మేడ్చల్‌రూరల్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బుధవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్ కలిశారు. ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ డైరెక్టర్ శంకర్‌తో కలిసి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషి



సీనియర్ సిటిజన్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ గోకుల్‌నగర్‌లో నిర్మించిన సీనియర్ సిటిజన్ నూతన భవన ప్రారంభోత్సవానికి బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ల సిటీజన్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. స్వయం కృషితో నిర్మించుకున్న ఈ భవనానికి అన్ని వసతులు కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, గోకుల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.మల్కయ్య, సాంబశివరావు, పీఎస్.స్వామి, చేవూరి సుదర్శన్, ఆసరా రాష్ట్ర నాయకులు పి.నాగేశ్వర్‌రావు, సీనియర్ సిటీజన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సీతారామచంద్ర స్వామి దివ్య అక్షింతలు



విఘ్నేశ్వర ఆలయానికి తీసుకెళ్తున్న ప్రాణ ప్రతిష్ఠ పూజిత అక్షింతలు

మేడిపల్లి: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిర ప్రాంగణంలో ప్రాణ ప్రతిష్ఠ పూజిత అక్షింతల వితరణ కార్యక్రమాన్ని ప్రతి గడపకు తీసుకెళ్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయుడు అన్నారు. మేడిపల్లి పంచవటి కాలనీలోని శ్రీపంచవటి విఘ్నేశ్వర స్వామి ఆలయ కేంద్రంగా అక్షింతల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు చిరకాల ఆకాంక్ష అయిన ఆయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తవుతుందన్నారు. వచ్చేనెల 22వ తేదీన ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పంపిన అక్షింతలను ప్రతి గడపకు అందిస్తున్నామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తేశ్వర్‌రెడ్డి, నిర్వాహకులు సురేష్‌రెడ్డి, గూడూరు మహేందర్‌రెడ్డి, రమేష్, స్వామి, చంద్రశేఖర్, ప్రభాకర్, కిషన్, ప్రభాకర్‌రెడ్డి, ఉషారాణి పాల్గొన్నారు.

శానిటేషన్ అధికారులతో సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, అధికారులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్మ ఆధ్వర్యంలో బుధవారం వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దోమల నివారణలో భాగంగా ఎలక్ట్రానిక్ స్ప్రే మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ దోమల మందు పిచికారీ చేయాలని అధికారులకు సూచించారు. మందు పిచికారీ చేసిన ప్రదేశంలో నీటితో కడగడం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. నగరంలో తడి, పొడి చెత్తను వేరు చేసే సేకరించే ప్రక్రియను పరిశీలించాలన్నారు. నగరంలో ఆస్తిపన్నుతో పాటు ట్రేడ్ లైసెన్సుల ఫీజులను వసూలు చేయడం, ట్రేడ్ లైసెన్స్‌లను పొందని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్‌లను జారీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ జ్యోతి, ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ భిక్షపతి, బిల్ కలెక్టర్‌లు, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

కూనంనేని సాంబశివరావును కలిసిన నేతలు



ఎమ్మెల్యే సాంబశివరావుతో కామ్రేడ్ నేతలు



ఎమ్మెల్యే సాంబశివరావుకు అభినందనలు తెలుపుతున్న సీపీఐ నాయకులు

బోడుప్పల్: కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన కూనంనేని సాంబశివరావును బుధవారం మేడిపల్లి మండల సీపీఐ నేతలు కలిసి అభినందించారు. అసెంబ్లీలో పేదల పక్షాన నిలిచి ప్రజాసమస్యలపై గళం విప్పాలని వారు కోరారు. సాంబశివరావును కలిసిన వారిలో సీపీఐ మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్, జిల్లా మహిళ సమైక్య కార్యదర్శి జె.లక్ష్మి, సీనియర్ నాయకులు బాలరాజ్, ప్రమీల, సీహెచ్ మాధవి, ఇస్తారి, భూతం ఐలయ్య, నాగరాజు, దండు మదర్, మాచర్ల కనకయ్య, అండాలు, బొందయ్య తదిరులున్నారు.

సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి

కాప్రా: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును బుధవారం సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్‌రావు, ఉప్పల్ మండల కార్యదర్శి పి.రామ్‌నారాయణ, కాప్రా కార్యదర్శి జి.లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ ఉన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు



కీసర: మండలంలోని వివిధ గ్రామాలతో పాటు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణతో పాటు సీలింగ్ భూములను అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్–83లో గల సీలింగ్ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసేందుకు యత్నిస్తున్నారన్న సమాచారం మేరకు సదరు స్థలాన్ని పరిశీలించి అక్కడ ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ సూచిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కొంత భాగంలో కొన్ని నిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ, సీలింగ్ భూముల్లో అక్రమార్కులు చేపట్టిన నిర్మాణాలను గుర్తిస్తామని, సదరు నిర్మాణాలను కూడా త్వరలో కూల్చివేసి ప్రభుత్వ, అసైన్డ్ స్థలాలను పరిరక్షిస్తామన్నారు. ఆర్ఐ కిషోర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి.. సమస్యల స్వాగతం

రెండోసారి మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి
- ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- మేడ్చల్‌లో కరువైన డిగ్రీ, జూనియర్ కళాశాలలు
- అన్ని మండలాల్లో సమస్యలకు పరిష్కారమెప్పుడో..?



కీసరగుట్ట దేవాలయం

మేడ్చల్: మేడ్చల్‌కు మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన మల్లారెడ్డికి నియోజకవర్గ పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఆట స్థలాలు, ఇళ్ల స్థలాలు, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు, గ్రామ కంఠం, తాగునీరు, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు ఎమ్మెల్యే మల్లారెడ్డికి స్వాగతం పలుకుతున్నాయి.

మేడ్చల్ మండలంలో..

మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం, 20 ఏళ్లుగా నిర్మిస్తున్న స్టేడియం ప్రారంభమైనా అందుబాటులోకి రాకపోవడం, పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకపోవడం ప్రధాన సమస్యలు.

◆ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పరిశ్రమల ఏర్పాటు, పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు, గుండ్లపోచంపల్లి అపరెల్ పార్క్‌ను అభివృద్ధి చేయడం వంటి అంశాలను పరిష్కరించాల్సి ఉంది. శంకుస్థాపనకే పరిమితమైన కండ్లకోయ ఐటీ పార్క్ ప్రారంభం చేయడం, గౌడవెల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న ఔటర్ రింగు రోడ్డు సర్వీసు రోడ్డు పూర్తి చేయించడం, బస్టాండ్ ఆధునీకరణ, పరిష్కరించడం వంటి ఎన్నో సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి.



నిలిచిపోయిన మేడ్చల్ స్టేడియం పనులు

◆ మండలంలోని పలు గ్రామాల్లో, రావల్‌కోల్, గిర్మాపూర్ గ్రామాల్లో క్రషర్ మిషన్లు ఉండటంతో వాటి వాహనాల ద్వారా దుమ్మూ, దూళి ఏర్పడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. అవస్థలు పడుతున్న సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.

కీసర మండలంలో సమస్యలు

తెలంగాణ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కీసరగుట్ట దేవాలయ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉంది. గతంలో కీసరగుట్టలో సుమారు రూ.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇప్పుడైనా కొత్త ఎమ్మెల్యే మల్లారెడ్డి అయినా కీసరగుట్ట అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. క్రీడాస్టేడియం, జూనియర్ కళాశాల, బస్‌డిపో, కీసరగుట్టలో క్రీడా స్టేడియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

ఘట్‌కేసర్ మండలంలో..

గురుకుల్ భూములను రక్షించాలి. ఏళ్లుగా ఊరిస్తున్న రైల్వే వంతెన పనులను పూర్తి చేయాలి. ఘట్‌కేసర్‌లో జూనియర్, డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం, ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేయాలి. ఘట్‌కేసర్–కీసర రోడ్డు, ఘట్‌కేసర్–నాగారం రోడ్డును వెడల్పు చేసి డివైడర్లను నిర్మించాలి. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి. రైల్వే వంతెన, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలను నాయకులెవరూ పట్టించుకోవడం లేదు.



ఘట్‌కేసర్‌లో నిలిచిన రైల్వే వంతెన పనులు

జవహర్‌నగర్‌లో..

డంపింగ్ యార్డు సమస్య, గ్రామకంఠ స్థల సమస్యను పరిష్కరించి అందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి ఏళ్లుగా జవహర్‌నగర్ వాసులు ఎదురు చూస్తున్నారు.

శామీర్‌పేట్‌లో..

మండలకేంద్రంలో అర్ధాంతరంగా నిలిచిన శామీర్‌పేట మినీ స్టేడియం ఎమ్మెల్యే మల్లారెడ్డి ముందున్న ప్రధాన సమస్య. శామీర్‌పేట్ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, రోడ్లను అభివృద్ధి చేయడం ప్రధాన సమస్యలు. ఐదేళ్ల నుంచి మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉంటూ మంత్రిగా కొనసాగిన మల్లారెడ్డి రాబోయే ఐదేళ్లలో మిగిలిన సమస్యలను పరిష్కరిస్తారో లేదో చూడాలి. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

బాలుడు అదృశ్యం

జవహర్‌నగర్: బాలుడు అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ బీరప్పగడ్డలో బండారి సుధాకర్, భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు బండారి రాహుల్(12) 7వ తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం ఇంట్లో నుంచి ఫోన్ తీసుకొని బయటకు వెళ్లి తిరిగిరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.